వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 7 జూలై 2024



# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

**ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**

జమ్మికుంట జూలై 6(వాయిస్ టుడే): అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు, కొన్ని పాఠశాల భవనాలు శితిలావస్థకు చేరుకున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ మరియు పీటీ టిచర్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మన ఊరు–మన బడి పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వ చుడాలని విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇల్లందుల శ్రీనాథ్, మొలుగూరి వినయ్, కుమార్, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ

హుజురాబాద్ జూలై 6(వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండలంలోని సిర్సపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి జనార్ధన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా% పిల్లలకు తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లో మంచి ప్రావీణ్యత లభించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. దీంతోపాటు గణితంలో కూడా పట్టు వచ్చేలా ప్రయత్నించాలని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లగానే తమ సెల్ ఫోన్లను ప్రధానోపాధ్యాయునికి ఇవ్వాలని తిరిగి వెళ్లేటప్పుడు మాత్రమే తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ప్రభుత్వ అందించే పుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సున్నితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, ఇన్చార్జి హెచ్ఎం సత్యప్రసాద్, హెచ్ఎం విడపు శ్రీనివాస్, సంజీవయ్య, సమ్మయ్య, నాగమణి, అనిత, వెంకటేష్, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.



# హైమస్ లైట్లను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 6 : బోయిన్పల్లి మండలం విలాసాగర్ లో శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సిడిపి నిధుల నుండి రెండు హైమాస్ లైట్లను విలాసాగర్ కు మంజూరు చేయగా ఒకటి ప్రభుత్వ పాఠశాల వద్ద మరొకటి పోచమ్మ వాడ వద్ద ఐమాస్ లైట్లను శనివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా హైమాస్ లైట్లను కేటాయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామస్తులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్, నాయకులు ఎనుగుల కనకయ్య, పోలే కొమరయ్య ,ఏనుగుల ప్రశాంత్ ,సాగరం కనకయ్య, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్‌లో కోదాడ యువకుడి మృతి



కోదాడ: సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన ఓ యువకుడు సింగపూర్‌లో మృతి చెందిన ఘటన శనివారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన చౌడవరపు పవన్ (30) సింగపూర్‌లో ఉద్యోగం చేస్తున్నారు. స్నేహితులతో కలిసి ఆయన శనివారం సాయంత్రం బీచ్‌కు వెళ్లారు. సముద్రం నీటి లోపలకు వెళ్లిన ఆయన అలల ధాటికి కొట్టుకుపోయి మృత్యువాత పడ్డారు. మరో రెండు నెలల్లో ఉద్యోగ రీత్యా అమెరికా వెళ్లేందుకు పవన్ ఏర్పాట్లు చేసుకున్నారని, ఈలోపే మృత్యువు కబళించిందని బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# చింతలపాలెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి పన్ను ఎగవేతలు నెంబర్ వన్ స్థానంలో ఉంది అనటంలో సందేహం లేదు

**పంచాయతీ అధికారులు నోటీసులు మీద నోటీసులు ఇచ్చిన పట్టించుకోని యాజమాన్యాలు.**

**పన్ను కట్టమంటే అధికారులకే బెదిరింపులు.**

**ఏళ్లు గడుస్తున్నా కట్టని పన్నులు.**

**కోట్లల్లో గ్రామపంచాయతీలకు నష్టం**

**అంతా మా ఇష్టం అంటున్న యాజమాన్యాలు.**

**(వాయిస్ టుడేన్యూస్ చింతలపాలెం ప్రతినిధి)**




పంచాయతీరాజ్ చట్టం ప్రకారం. పంచాయతీరాజ్ చట్టా ప్రకారం గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు అయినా గ్రామాల్లో ప్రజల కోసం గ్రామ అభివృద్ధి కోసమే రూపొందించబడుతుంది అని గ్రామ అభివృద్ధి కోసం రూపొందించిన ప్రభుత్వ పథకాలు వివిధ రూపాల్లో వసూళ్లు అయ్యే పనులు అన్ని ప్రజలకు గ్రామీణ అభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ కార్యదర్శులను నియమించారు గ్రామ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడి గ్రామపంచాయతీలకు ప్రతినెలా ప్రతి సంవత్సరం అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పాటు గా పని చేస్తున్న పంచాయతీరాజ్ పన్నులు వసూలు చేయటంలో విఫలం అనే చెప్పవచ్చు పంచాయతీ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం పన్నులు వసూలు చేస్తూ వాటి ద్వారా వచ్చే ఆదాయంతో ఆ మండల గ్రామాల అభివృద్ధికి ఉపయోగిస్తారు కానీ ఇక్కడ అలా జరగటం లేదు పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసిన పన్నులు ఎగవేత ఏళ్ళు గడుస్తున్నా కట్టని పన్నులు సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో ఇది భిన్నంగా నడుస్తుంది గ్రామపంచాయతీలు పన్ను ఎగవేతలో.నెంబర్ వన్ స్థానంలో ఉందని అనటంలో సందేహం లేదని సామాన్య ప్రజలు ఈ మధ్యకాలంలో వస్తున్న వార్త కథనాలతో తెలుసుకున్న సామాన్య ప్రజలు గుప్పుమంటున్నారు.

ఖితపూర్వకంగా గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసిన నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న యాజమాన్యాలు కొందరైతే గ్రామపంచాయతీ అధికారులపై తప్పు నెట్టి తప్పించుకునే వాళ్ళు ఉన్నారు. అధికారులను బెదిరిస్తూ పబ్బం గడుపుతున్న మరికొందరు.

చింతలపాలెం మండల కేంద్రంలో ఎన్నో పరిశ్రమలు సిమెంటు పరిశ్రమలు ప్రైవేటు స్కూళ్లు కోళ్ల ఫారాలు ఫంక్షన్ హాలు కాటన్ మిల్లులు. ఇలా ఎన్నో పరిశ్రమలు భారీ పరిశ్రమలు చిన్నాచితక పరిశ్రమలు ఉన్నాయి . పంచాయతీరాజ్ చట్టం ప్రకారం వీటికి ప్రతి సంవత్సరం పన్ను వసూలు చేసే వెసులుబాటు ఉంటుంది కార్యదర్శిలకు మనం నివసిస్తున్న గ్రామపంచాయతీలో ఇల్లు అయినా పరిశ్రమంలో ప్రవేట్ స్కూల్లో ఫ్యాక్టరీలు కోళ్ల పరిశ్రమలు కాటా జిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఒక చిన్న గది నిర్మించుకున్న పంచాయతీ పర్మిషన్ తీసుకుని మాత్రమే నిర్మించాలని ఉంది అనే అధికారులు. పెద్ద పెద్ద పరిశ్రమలు ఇండస్ట్రీలు నిర్మాణాలు చేసేటప్పుడు గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండా ఎన్ఓసి సర్టిఫికెట్ లేకుండా అప్రూవల్ ఇవ్వకుండానే నిర్మాణాలు చేపట్టేటప్పుడు ఎందుకు ఆపటం లేదని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఒక నిరుపేదరాలు ఒక గది నిర్మించుకుంటే ఇంటి పన్ను కట్టవలసిందే అని కరాకండిగా నిలబడి వసూలు చేస్తారు మరి మామూలు మధ్య తరగతి ప్రజలకు ఒక న్యాయం జనాన్ని మోసం చేస్తూ పంచాయతీకి పన్ను కట్టకుండా తిరిగే పెద్ద మనుషులకు ఒక న్యాయమా అని సామాన్య ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందిని అడుగుతున్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఇప్పటికైనా కళ్ళు తెరిచి కట్టవలసిన పనులను రికవరీ చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పటాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జగ్జీవన్ రావుఆశయ సాధనాలను కొనసాగిద్దాం

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పిలుపు**



మక్తల్ జులై 06 వాయిస్ టుడే ప్రతినిధి: భారత ఉప ప్రధాని స్వర్గీయబాబు జగ్జీవన్ రావ్ఆశయ సాధనలను కొనసాగిందామని మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పిలుపు నిచ్చారు శనివారంస్థానిక నారాయణపేట్ చౌరస్తా లో ఏర్పాటుచేసిన బాబు జగజీవన్రావువర్ధంతి కార్యక్రమంలో పాల్గొన ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు వారు ఒకరిని కొనియాడారు వారు చేసిన సేవలను స్మరించుకుంటూ అన్ని వర్గాల ప్రజలు ముందుకు వెళ్లాలని ఆయన కోరారు చదువు ఉంటే ఏ వర్గానికి చెందిన వ్యక్తి అయిన తన లక్షసాధనను చేరుకోవచ్చు అనే విషయాన్ని బాబు జగ్జీవన్ రావు జీవిత చరిత్ర ద్వారా మనకు తెలుస్తుంది అని చెప్పారు కావున బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజానికం తమ పిల్లలను చదివించాలని లక్ష్యం తోటి ముందుకు వెళ్లాలని కోరారు అప్పుడే వారి యొక్క ఆశయ సాధనలనుపూర్తి చేసిన వాళ్ళం అవుతామని చెప్పారు ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రావు సంఘం అధ్యక్షుడు జూట్ల శంకర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు మున్సిపల్ కౌన్సిలర్ మోగిలిప్ప సీనియర్ నాయకుడు మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేఎన్ఎస్ కురుమయ్య బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చందపురం అశోక్ కుమార్ గౌడ్ చుట్ల సాగర్ శ్రీనివాసులు బాబు అచ్చున్న తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ల వద్దే ఏజెన్సీ భూ వివాదాల పరిష్కారం

**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్**

**ఆదిలాబాద్‌లో అదనపు సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం**

ఎదులాపురం: ఏజెన్సీల్లోని భూ వివాదాలను జిల్లా కలెక్టర్ల వద్దనే పరిష్కరించుకోవచ్చని ఆదిలాబాద్ కోర్టుల పోర్ట్‌ఫోలియో జడ్జి అయిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శరత్ సూచించారు. శనివారం ఆదిలాబాద్ కోర్టు ఆవరణలో జస్టిస్ శరత్ మొక్కలు నాటి రెండో అదనపు సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఏజెన్సీ భూ వివాదాలను ఐటీడీఏ పరిధిలో పరిష్కరించుకుంటున్నారని, ఈ కారణంగా ఆయా జిల్లాల బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొత్తగా ప్రారంభించిన కోర్టులో న్యాయమూర్తి సూర్యవార్ మంజుల మూడు కేసులను పరిశీలించారు. ఒకదాన్ని కొట్టివేసి, రెండింటిని వాయిదా వేశారు. అనంతరం జిల్లా న్యాయమూర్తులతో జస్టిస్ శరత్ అంతర్గత సమావేశం నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు. ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్ ఆధ్వర్యంలో ప్రతినిధులు హైకోర్టు న్యాయమూర్తిని సత్కరించి గుస్సాడీ టోపీ అలంకరించారు. కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు, న్యాయమూర్తులు పి.శివరాంప్రసాద్, ప్రమీలా జైన్, సూర్యవార్ మంజుల, దుర్గారాణి, హుస్సేన్, కలెక్టర్ రాజర్షిషా, డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య, పీపీ ముస్కు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు




వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: సిరిసిల్ల తెలంగాణ భవన్ లో దళిత తొలి భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న , మాజీ జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి.

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానిమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్ లో శ్రీ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచయాని కొనియాడారు.

జగ్జీవన్ రామ్ ఒక గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కులరహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడు అని అన్నారు. వారు ఎంపీగా కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రానున్న రోజుల్లో వారి ఆలోచన స్ఫూర్తిగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలను నిత్యం స్మరించుకునే విధంగా సిరిసిల్ల శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక చొరవతో సిరిసిల్ల నియోజకవర్గంలోని జిల్లెళ్ళ గ్రామములో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రారంభించిన వ్యవసాయ కళాశాలను డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పెరుతో నెలకొల్పడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, తంగళ్ళపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజన్న, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి, సత్తార్, సత్యనారాయణ, కిషన్ వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.